విశాలాంధ్ర కృష్ణా జిల్లా

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తం

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లాలో గత కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండి లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వర్షాలు- తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎడతెరిపి లేకుండా గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ (ఎస్ఓపి)ప్రకారం కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఎక్కడ ఏ అవాంఛనీయ సంఘటన జరిగినా తక్షణమే స్పందించి తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలన్నారు. మచిలీపట్నం, కంకిపాడు, పెడన తదితర ప్రాంతాల్లో కాలువలు పొంగి పొర్లుతున్నాయని వాన నీటిని ఎప్పటికప్పుడు యంత్రాలతో తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా పర్యవేక్షించాలన్నారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుండి 50 వేల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేశారని అది 1,20,000 క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందజేయాలన్నారు. అదనపు నీటిని విడుదల చేసే చేసే ముందుగా తెలియజేయాలని, నదులు వాగులు దాటే సమయంలో ఎక్కడ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా హెచ్చరికలు జారీ చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది ఎవ్వరికి సెలవులు ఇవ్వరాదని ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. జ్వరాల సర్వే చేసి ఎప్పటికప్పుడు అవసరమైన వారికి మందులు కూడా ఇవ్వాలన్నారు. గ్రామాల్లో మంచినీటి జలాశయాలను క్లోరినేషన్ చేయాల న్నారు. ప్రజలకు మంచినీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బంది కలగరాదని మంచినీటి జలాశయాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా పర్యవేక్షించాలని ఒకవేళ విద్యుత్ సరఫరా నిలిచిపోయే పక్షంలో జనరేటర్ లను ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైనా అవసరం అయితే ట్యాంకర్ల ద్వారా మంచి నీటిని సరఫరా చేయాలన్నారు. గ్రామాల్లో పంచాయతీ, ఆర్డబ్ల్యుఎస్ ఆరోగ్యశాఖ అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రామాల్లో ఏదైనా సమస్య ఉంటే తక్షణమే పై అధికారులకు సమాచారం అందించి పరిష్కరించుకోవాలన్నారు. ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు వాలిపోయిన, పడిపోయిన వాటిని వెంటనే పునరుద్ధరించేందుకు వర్షపు నీరు ఉన్నచోట విద్యుత్ స్తంభాల వలన ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఎవరికి ఎలాంటి ప్రాణ హాని జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వర్షాల వలన కాలువలు పొంగి వంట నష్టం జరుగుతోందని వరి నారుమళ్లు మునిగిపోతున్నాయని అలా జరగకుండా చర్యలు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఏ పంటలు ఎంత మేరకు మునిగాయో వాటి వివరాలు తెలపాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు బుధవారం సెలవు దినంగా ప్రకటించినట్లు తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్లో మచిలీపట్నం, ఉయ్యూరు గుడివాడ ఆర్డీవోలు కిషోర్, విజయ్ కుమార్, పద్మావతి, జల వనరుల శాఖ ఎస్.ఈ. టిబిహెచ్ ప్రసాద్, డిపిఓ నాగేశ్వర్ నాయక్, డిఎంహెచ్వో డాక్టర్ గీతా బాయ్, డ్వామా పిడి జివి సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, విద్యుత్ శాఖ అధికారి భాస్కరరావు తదితర జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు తహసిల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

బందరు తహసీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు బందరు తహసీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దారు శ్రీవిద్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజల సౌకర్యార్థం కంట్రోల్ నెంబరు 08672 222251 ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే కంట్రోల్ రూమ్కి ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు.

మహిళా వైద్యురాలి హత్య

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నంలో ఓ ప్రముఖ వైద్యురాలిని మంగళవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు హత్య చేసిన ఘటన తీవ్ర సంచలనం రేపింది. ఎంతో పేరు కలిగిన పిల్లల డాక్టర్లు ఒకరైన మాచర్ల రాధ(59) గుర్తుతెలియని దుండగుల చేతిలో హత్య గురవడం ప్రజానీకం ఒక్కసారిగా అవక్కయ్యారు. ఇనుకుదురుపేట సీఐ ఉమామహేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతురాలు జవారుపేటలోని తల్లిపిల్లల ఆసుపత్రిలో పిల్లల వైద్యురాలు మాచర్ల రాధా గుర్తించామని, భార్యాభర్తలు జవార్పేటలోని తల్లి పిల్లల ఆసుపత్రి నడుపుతున్నారు. మంగళవారం సాయంత్రం కింది ఫ్లోర్లోని క్లినిక్కి వెళ్లిన భర్త మాచర్ల ఉమామహేశ్వర రావు రాత్రి 11 గంటల సమయంలో ఎన్నిసార్లు ఫోన్ చేసినా రాధా స్పందించకపోవడంతో అనుమానం వచ్చి భర్తపైకి వెళ్లి చూడగా రక్తపు మడుగులో పడి ఉందని, వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. బందర్ డీఎస్పి మాధవరెడ్డి, ఇనగుదురుపేట సిఐ ఉమామహేశ్వర రావు, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని హత్య జరిగిన విధానాన్ని పరిశీలించారు. రాధను హత్య చేసి ఒంటిమీద నగలను వలుచుకు వెళ్లినట్లు అనుమానం వ్యక్తం చేశారు. భర్త నుండి వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆమె మృతదేహాన్ని బందరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పారిశుధ్య కార్మికులకు రైన్ కోట్ల వితరణ

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు స్వచ్ఛ చల్లపల్లి రథసారధులు డాక్టర్ డీఆర్కే ప్రసాద్, డాక్టర్ పద్మావతి దంపతులు రైన్ కోట్లను వితరణగా అందచేశారు. వర్షాల నేపథ్యంలో కార్మికులు ఇబ్బందులు పడకుండా వారికి రక్షణగా ఉండేలా రైన్కోట్లను అందించగా, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి కార్మికులకు పంపిణీ చేశారు. శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్.సుధాకర్ పాల్గొన్నారు.

దేవస్థాన ఈఓ సుబ్రహ్మణ్యం సస్పెన్షన్

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డ గ్రూపు దేవస్థానాల ఈఓ సుబ్రహ్మణ్యం సస్పెన్షన్కు అయ్యారు. ఈయన ఇటీవల జరిగిన సాధారణ బదిలీలో భాగంగా అవనిగడ్డ గ్రూపు దేవాలయాల అధికారిగా నందిగామ నుండి బదిలీపై వచ్చారు. నందిగామ ఈఓగా విధులు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యం నందిగామలోని రామలింగేశ్వరస్వామి దేవస్థాన భూమి వేలం పాటలో దేవాదాయ శాఖాధికారి నిర్వాహణలో నిర్వహించారు. తాత్కాలిక కట్టడాలు కట్టాలని ఆదేశాలు ఉన్నాసరే ఈఓ సుబ్రహ్మణ్యం శాశ్వత కట్టడానికి అగ్రిమెంట్ రాసి శాశ్వత భవన కాంట్రాక్టర్ కట్టడంతో నిలిపివేసిన దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ నిలిపివేశారు. ఈఓకి లేని ఆదేశాలను ఇవ్వడంతో ఉన్నత అధికారులు ఈఓ సుబ్రహ్మణ్యాన్ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో బుధవారం మొవ్వ జిడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ పి రాజన్ ఉదయ్ ప్రకాష్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో నిర్వహించిన ఈ సదస్సు సందర్భంగా ఆపి హెచ్సిలో నిర్వహించే వైద్య చర్యలను క్షుణ్ణంగా పరిశీలించి వైద్యాధికారి డాక్టర్ ఎం వేద రాజ్ రాజ్ ద్వారా వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సుకు సంబంధించిన పూర్తి వివరాలను కూలంకషంగా వైద్యాధికారులకు, సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ మరొక వైద్యాధికారిణి డాక్టర్.సిహెచ్ రాజేశ్వరి, సి హెచ్ ఓ డి .శంకరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పులి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కూరేటి శ్రీ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొల్లూరి రామాంజనేయులు, న్యాయవాదులు తాడిశెట్టి రాంబాబు, తుటారం ప్రసాదు, పోతుల శివ శ్రీనివాసు, ఏం సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

కాజా విజయలక్ష్మికి అంతిమ వీడ్కోలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక నాయకురాలు, మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే ఆమె తనయుడు కాజా వెంకటలక్ష్మి ప్రసాద్ (మున్నా) అమెరికాలో ఉండటంతో అంతిమ క్రియలు బుధవారం జరిగాయి. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా బుధవారం విజయలక్ష్మి మృతదేహానికి పూలమాలలు వేసి, పార్టీ కండువాను మృతదేహంపై కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, పార్లమెంట్ నియోజకవర్గ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు కలపాల కిషోర్, పామర్రు నియోజకవర్గ బీసీ విభాగం కార్యదర్శి దానబోయిన వెంకటనారాయణ, మాజీ జెడ్పిటిసి మూల్పూరి హరీష, కొడాలి రాజా రామ్మోహన్, మహిళా నాయకురాలు నత్త వాణి, నాయకులు చప్పిడి కిషోర్, నాగనబోయిన గాంధీ, సూరపనేని వెంకట సత్యనారాయణ, చెరుకూరి విజయ్ కుమార్, తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

ఆంగ్లభాషపై పట్టు సాధించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్లో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఇంగ్లీషు సబ్జెక్టుని బోధించే ఉపాధ్యాయులకు విద్యా విధానానికి అనుగుణంగా బోధించడానికిబుధవారం ఒకరోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ తరగతులకు మొవ్వ, పామర్రు, గూడూరు మండలాల నుంచి 50 మందికి పైగా ఉపాధ్యాయులు హాజరైనారు. ఈ శిక్షణా తరగతులను స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్.గాఉన్న హెచ్ఎం సబ్బినేని సాంబశివరావు పర్యవేక్షించగా సిఆర్పిలు చీలి నాగరాజు, సిహెచ్ శ్రీమన్నారాయణ, పి కృష్ణార్జున రావులు సహకరించారు

ముగిసిన థియరీ పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళాపీఠంలో కూచిపూడి నాట్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్నడిప్లమోకోర్స్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. ఈ పరీక్షలకు 11 మంది హాజరై నట్లు కళా పీఠం ప్రధానాచార్యులు, పరీక్షల ముఖ్య నిర్వహణ అధికారి డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి పేర్కొన్నారు. ఈ పరీక్షలు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం జ్యోతిష్య శాఖ విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ నూనె వెంకటయ్య, పరీక్షా అధికారిగా టీచింగ్ అసిస్టెంట్ పసుమర్తి హరినాథ శాస్త్రి వ్యవహరించారు.

ఉపాధ్యాయులకు బోధనపై శిక్షణ

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండల కాంప్లెక్స్ కేంద్రాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల లో పనిచేసే ఉపాధ్యాయులకు విద్యార్థులకు చేసే బోధన పై శిక్షణా తరగతులు నిర్వహించారు.బుధవారం పమిడిముక్కల కాంప్లెక్స్ కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులు మొదటి రోజు యాభైశాతం, రెండవ రోజు యాభైశాతం ఉపాధ్యాయులు శిక్షణకు హాజరైనారు.శిక్షణ లో తెలుగు ఆంగ్లం గణితం సైన్స్ అంశాలు పై విద్యార్థులకు ఆకర్షణీయంగా బోధించుటకు తదితర అంశాలపై అవగాహన చేశారు.ఆర్.పి.గా వెంకటేశ్వరరావు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ ఎ.కేశవ నారాయణ యం.ఇ.ఓ.-2 వి.శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూచిపూడిలో...

మొవ్వ మండలంలోని ఎంపీ ఎలిమెంటరీ, ఎయిడెడ్ పాఠశాలలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణాతరగతుల్లో భాగంగా రెండో రోజైన బుధవారం కూచిపూడి శ్రీ సిద్ధేంద్రజిల్లా పరిషత్ ఓరియంటల్ హై స్కూల్ లో ఇచ్చిన శిక్షణతో ఈ తరగతులు ముగిశాయి. ఈ సందర్భంగా కాంప్లెక్స్ చైర్మన్, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎస్. సాయికుమార్ అధ్యక్షోపన్యాసం చేసి దీనిపై పలు సూచనలు ఇచ్చారు. ఈ శిక్షణ తరగతులకు సీఆర్పీలు తాతా సమర్పణ రావు, సిహెచ్ఎస్ హిమజ, కంచర్ల ఆంజనేయులు సహకరించారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలి : ఎమ్మెల్యే సింహాద్రి

విశాలాంధ్ర-చల్లపల్లి : రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్బాబు తెలిపారు. చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఆసుపత్రిలో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు, వైద్యులతో సమావేశమయ్యారు. వివిధ అంశాలపై చర్చించిన ఆయన పలు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రైతు విభాగం జోనల్ ఇన్చార్జి కడవకొల్లు నరసింహారావు, ఏపీఎంఎస్ఐడీసీ డీఈ పి.వేణుగోపాల్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జ్ఞానరత్న, ఎంపీడీవో సిహెచ్. చినరాట్నాలు, పాల్గొన్నారు.

7221 మందికి సర్టిఫికెట్లు పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 1వ తారీకు నుంచి 25వ తారీకు వరకు మొవ్వ మండలంలోని 16 సచివాలయాలలో "జగనన్న సురక్ష "ద్వారా ప్రభుత్వం ప్రకటించిన 11 రకాల సర్టిఫికెట్లను 7221 మందికి ఉచితంగా పంపిణీ చేసినట్లు తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ బుధవారం విలేకరులకు తెలిపారు. వీటిల్లో కూచిపూడి సచివాలయంలో అత్యధికంగా1071 సర్టిఫికెట్లు పంపిణీ చేయగా అతి తక్కువగా అవురుపూడి సచివాలయంలో 114 పంపిణీ చేశారు. సచివాలయాల వారీగా అయ్యంకిలో 384, భట్లపెనుమర్రు లో 516, చినముత్తేవిలో 211, పెదముత్తేవిలో 593, కాజ-1 లో 229, కాజ-2 లో 357, కోసూరులో 233, మొవ్వ-1 లో 512, మొవ్వ-2 లో 487, మంత్రి పాలెం లో 445, నిడుమోలులో 830, పెదసనగల్లులో 746, వేములమడలో205, పెదపూడిలో 288 మందికి ఆయా లబ్ధిదారుల అవసరాల మేరకు ప్రభుత్వం ప్రకటించిన 11 రకాల సర్టిఫికెట్లను ఒక్కొక్క సచివాలయంలో కేవలం ఐదు రోజుల వ్యవధిలో పంపిణీ చేశామని చెప్పారు.

జగనన్న పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారు : మంత్రి రోజా

విశాలాంధ్ర-గుడివాడ : జగనన్న పాలనలో ప్రజలు ఎంతో సుభిక్షంగా ఉన్నారని ఇన్చార్జి మంత్రి ఆర్.కె రోజా అన్నారు. బుధవారం స్థానిక ఐఎంఏ హాల్ ఎదురుగా గల ఘంటాశాల గ్రాండ్ పంక్షన్ హాలులో గుడివాడ నియోజవర్గ స్థాయి అభివృద్ధి సమీక్ష సమావేశాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజాబాబు శాఖల వారి అభివృద్ధి పనుల నివేదక వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పేర్ని నాని, సింహాద్రి రమేష్బాబు, కైలే అనిల్కుమార్లు పాల్గొని అధికారులను పలు సమస్యలపై ప్రశ్నించారు. అనంతరం ఇన్చార్జి మంత్రి రోజా మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 3 సమీక్ష సమావేశాలు నిర్వహించమన్నారు. అసైనుడు భూముల కమిటిని ఏర్పాటు చేశామన్నారు. 4 నియోజవర్గాలలో 577 అసైనుడు భూములను గుర్తించమన్నారు. వాటిలో 355 ఏకారలు పేద ఎస్సీ, బీసి, ఓసిల గుర్తించి పేదలకు అందిస్తామన్నారు. జగననన రాజాధానిలో 50వేల మందికి ఇంటి స్థలాఉలు పంపిణీ చేశామన్నారు. మత్స్యశాఖ లేఅవుట్ల మంజూరుపై అధికారులు నిర్లక్ష్యం వహించాడం బాదకరమన్నారు. ప్రజల ఇబ్బందులను తెలుసుకునేందుకు ప్రజా ప్రతినిధులను సీఎం జగన్మోహన్రెడ్డి రోజూ ప్రజల ఇళ్ల వద్దకు పంపుతున్నారన్నారు. రాష్ట్రంలో నాయకులకంటే ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ప్రజలు అడగకుండానే ప్రభుత్వం సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనతో ప్రజలందరూ జగన్కు మద్దతుగా ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబును ఇంటికి పంపించిన సంగతి మర్చిపోయి ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో 175 నియోజవర్గలలో జగనన్న చూసి గెలిపిస్తారన్నారు. రాష్ట్ర ప్రజలు జగనన్నను ఎంత అభిమానిస్తారో గుడివాడ ప్రజలు కొడాలి నానిను అంతే అభిమానిస్తున్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విస్తారంగా వర్షాలు- పొలాలు జలమయం

విశాలాంధ్ర-అవనిగడ్డ : జిల్లాలో నాలుగు రోజులుగా ఎడతెడిపి లేకుండా విస్తారంగా వర్షాలు పడుతూ ఉండటంతో పంట పొలాలు ఆకు మడులు, చెరువులు నిండు కుండల దర్శనం ఇస్తున్నాయి. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం వెంటనే అల్పపీడనం ఏర్పడటంతో యడతెడపి లేకుండా వర్షాలు దివిసీమను ముంచేత్తుతున్నాయి. గత వారమే దివిసీమ రైతాంగం వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టి పనులు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో యడతెడపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వ్యవసాయ పనులకు ఆటంకం ఏర్పడింది. ప్రకాశం బ్యారేజీ ఎగువ ప్రాంతాల్లో సయితం వర్షాలు విస్తారంగా పడుతూ ఉండటంతో బ్యారేజి లాకులు ఎత్తి సముద్రానికి నీటిని విడుదల చేస్తున్నారు. ఈ తరుణంలోనే పంట కాలువలోకి కూడా సాగు నీటిని విడుదల చేయడం, మురుగు కాలువలోని పూడిక గత నాలుగు సంవత్సరాలుగా తీయకపోవడంతో మురుగు నీరు పోయే మార్గం లేక వర్షపునీరు ఎక్కడికక్కడే తిష్ట వేస్తూ పంట పొలాలన్నీ చెరువులుగా దర్శనం ఇస్తున్నాయి. అధికారులకు, ప్రజాప్రతినిధులకు ముందు చూపు లేకుండా చేస్తున్న పనులకు ఇదోక నిదర్శనంగా చెప్పవచ్చు. ప్రతి సంవత్సరం వేసవిలో సాగు కాలువలు, మురుగు కాలువలు పనులు చేయాల్సి ఉండగా ఆ దిశగా అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ అడుగులు వేయడం లేదు. అధికారులు చర్యలు తీసుకుని మురుగు వర్షాలలో పంట పొలాలు మునకన పడకుండా చర్యలు తీసుకోవాలని రైతాంగం కోరుతున్నారు.

పల్లపు ప్రాంతాలు జలమయం

విశాలాంధ్ర-కూచిపూడి : గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గ్రామాలు జలమయమైతున్నాయి. మునిగిపోయిన రహదారులతో వాహనదారులు ఇబ్బందులు పాలవుతున్నారు. వారం రోజులలో 23 నుంచి 25 సెంటీమీటర్ల వరకు కురిసిన వర్షం మూలంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కూచిపూడి నాట్య కళాపీఠం లోనికివెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. అడుగు లోతుగా నిలబడిన వర్షపు నీరు స్వాగతం పలుకుతోంది. దీనితో గత రెండు రోజులుగా సర్టిఫికెట్ డిప్లొమా పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థులుపడరాని పాటుపడుతూ నీటిలోంచే లోపలికి వచ్చి పరీక్షలు రాస్తారు. ఇదిలా ఉంటే కళాపీఠం లోపల కూడా రహదారి తప్ప మిగిలిన ప్రాంతమంతా జలమయమైంది. నిల్వ ఉన్న నీటితో దోమలు ప్రవేశించే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు

విశాలాంధ్ర-గన్నవరం : కేసరపల్లి శివారు వెంకటనర్సింహపురం కాలనీలో కురిసిన వర్షం నీరు పల్లపు ప్రాంతంలోకి చేరాయి. కాలనీలోని పల్లంగా ఉన్న ఇళ్లలోకి వర్షపు నీరు వెళ్లి నివాసితులు నీళ్లను ఎత్తి పోస్తున్నారు. కేసరపల్లి సర్పంచి చేబ్రోలు లక్ష్మీ మోనిక దగ్గరయండి తమ సిబ్బందితో వచ్చి. డ్రైనేజి పనులు చేయించారు.

రైతులను నిండాముంచిన జగన్ ప్రభుత్వం

విశాలాంధ్ర-చల్లపల్లి : జవాబుదారీతనం లేని పాలనతో జగన్ ప్రభుత్వం రైతులను నిలువునా ముంచిందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ విమర్శించారు. వర్షాలతో ముంపు బారిన పడిన పంటపొలాలను, పూడికతీత పనులు చేపట్టని డ్రెయిన్లను బుధవారం ఆయన పరిశీలించారు. చల్లపల్లి మండలం మంగళాపురంలో జోరువర్షంలో పర్యటించిన బుద్ధప్రసాద్ బండిరేవుకోడు, గొర్రెకోడు డ్రెయిన్లను, నీటమునిగిన పంటపొలాలను చూసి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ, 700మి.మీటర్ల వర్షపాతం కురిసిన ఓగ్ని తుఫాన్ సమయంలో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందనీ, మూడు రోజుల్లో కేవలం 100 మి.మీటర్ల కొద్దిపాటి వర్షానికే పంటపొలాలు జలాశయాలుగా మారాయని తెలిపారు. ప్రకృతి వైపరీత్యం వల్ల జరిగిన నష్టం కాదనీ, మానవ వైపరీత్యం వల్ల జరిగిన నష్టమని మండిపడ్డారు. వర్షాకాలానికి ముందే డ్రెయినేజీల్లో పూడికతీత పనులు, గుర్రపుడెక్క తొలగింపు చేపట్టి వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా చేయాల్సి ఉండగా, ఆ పనులు సకాలంలో చేపట్టలేదన్నారు. సకాలంలో పనులు చేపడితే రైతులకు నష్టం జరిగే పరిస్థితి ఉండేదికాదన్నారు. పంటకాల్వల్లో సాగునీటి విడుదల సమయంలో తూతూ మంత్రంగా పనులుచేసి నిధులు స్వాహా చేయటం పరిపాటిగా మారిందన్నారు. మేజర్ డ్రెయిన్ గుండేరు మరమ్మత్తులకు నోచుకోకపోవటంతో కట్టలు తెగి వందలాది ఎకరాలు ముంపు బారిన పడ్డాయని తెలిపారు. చిన్న చిన్న విషయాల్లో సైతం ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించటం దారుణమన్నారు. ఆంధ్రప్రదేశ్కు దక్షిణదేశపు ధాన్యాగారమని పేరుతెచ్చిన ఆంధ్రప్రదేశ్ రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్దేనన్నారు. రైతులకు జరిగిన నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని బుద్ధప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్, మాజీ డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వర రావు, మాజీ సర్పంచ్ గొరిపర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రజల అప్రమత్తం

విశాలాంధ్ర-పెడన : వారం రోజులుగా పెడన పట్టణ పరిసర ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక మునిసిపల్ కౌన్సిలర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కటకం నాగ కుమారి ప్రసాద్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు రానున్న మూడు రోజులు పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, పట్టణ శివారులోని కాలనీలలో నివసించే ప్రజలు లోతట్టు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలని సూచించారు. పట్టణ శివారులో ఉన్న వైయస్సార్ కాలనీ, నందం మొగ్గయ్య కాలనీ, మెట్ల జోగానంద రావు కాలనీ, మెట్ల పూర్ణచంద్రరావు కాలనీ, ఎన్టీఆర్ కాలనీలలో నివసించే ప్రజలకు వర్షం నీటి వల్ల ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణం తమకు సంప్రదించాలని కోరారు. ఏపీ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ గారి ఆదేశాల మేరకు పట్టణ శివారులోని కాలనీలలో చేరుతున్న వర్షం నీటిని బయట తరలించేందుకు వాటర్ ఇంజిన్లను ఏర్పాటు చేస్తున్నట్లు చైర్ పర్సన్ తెలిపారు. మట్టి గోడలతో నిర్మించిన ఇళ్ళు వర్షాలకు నాని కూలిపోయె అవకాశాలు ఉంటాయని అలాంటి వారు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని పేర్కొన్నారు. వర్షం నీటి వలన పట్టణ ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన తనతోపాటు స్థానికంగా ఉన్న మునిసిపల్ కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు వాలంటీర్లు, గృహ సారథులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు బాబూలాల్, కోమట్ల అనిల్, వైసీపీ పట్టణ అధ్యక్షులు బందారు మల్లికార్జునరావు, పెడన పట్టణ సచివాలయాల కన్వీనర్ మతిన్ ఖాన్, వైసిపి నాయకులు రౌతుల ప్రసాద్, వీణమ్ రాము తదితరులు పాల్గొన్నారు

ఉయ్యూరు పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత

విశాలాంధ్ర-ఉయ్యూరు: మంత్రి జోగి రమేష్ వాక్యలపై ... బుధవారం నిరసనగా గూడూరులో మహిళలు రావి సౌజన్య, విజయలక్ష్మి తలపెట్టిన... ర్యాలీలు అడ్డుకుని వీరమహిళలను అదుపులోకి తీసుకుని .... ఉయ్యూరు పోలీస్స్టేషన్ కు తరలించారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. జనసేన మహిళ నాయకురాళ్ళను ను తీసుకొచ్చారనే సమాచారంతో ... స్థానిక జనసేన నేతలు పామర్రు ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, తోట్లవల్లూరు మండలం ఇంచార్జ్ కృష్ణ సుమన్, (కిట్టు) ఉయ్యూరు ఇంచార్జ్ బొప్పన శివప్రసాద్, రూరల్ ఇంచార్జ్ జరుగు ఆదినారాయణ పరామర్శించారు. మంత్రి జోగి రమేష్ ను, బోకు రమేష్ అంటూ ఎద్దేవా చేస్తు నినాదాలు చేసి నిరసనకు దిగారు.

జగనన్న సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష : వేమూరి

విశాలాంధ్ర-ఘంటసాల : జగనన్న సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష అని ఘంటసాల ఏఎంసి. చైర్మన్ వేమూరి వెంకట్రావు అన్నారు. ఘంటసాల మండల కొడాలి గ్రామ సచివాలయ ప్రాంగణంలో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ చలపతి రాణి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఎ. ఎం. సి. ఛైర్మన్ మాట్లాడుతూ కుల, మత పార్టీలకు అతీతంగా ప్రభుత్వం 11 రకాల సేవలను ఉచితంగా అందజేస్తుందని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలి అన్నారు. కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, ఉప సర్పంచ్ తుమ్మల శంకర రావు, ఎంపీటీసీ కొండేటి నీలవేణి, పిఏసీఎస్ చైర్పర్సన్ పరుచూరి రామకృష్ణ, ఎంపీడీఓ కెవి సుబ్బారావు, డీటీ సిహెచ్.చిట్టిబాబు, మండల పరిషత్ పరిపాలన అధికారి కెజె.శ్రీనివాసచంద్, జూనియర్ అసిస్టెంట్ మొవ్వ శివాజీ, పంచాయతీ కార్యదర్శి సిహెచ్.వి.ఎస్.నాగమణి, డాక్టర్ డి.దుర్గా భవాని, ఆర్ఐ ఈశ్వర్, మురళీ, వీరబాబు, సీసీ శ్రీలక్ష్మీ, సచివాలయ, పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది, వలంటీర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్నదాతని కలవరపెడుతున్న డ్రైన్లు

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఖరీఫ్లో ఎడతెరిపిలేని వర్షాలకు డ్రైన్లు సరిగా లేకపోవడం తో రైతులు కలవరపడి ఆందోళన చెందుతున్నారు. మండల పరిధిలో కనకవల్లి, రేగోడు, పెత్తందారీ, కురుమద్దాలి డ్రైన్ల మురుగు నీరు ఐనంపూడి అండర్ టన్నెల్ ద్వారా చినముత్తేవి మీదు గా గుండెరు డ్రెయిన్ లోకి చేరుతాయి.కనకవల్లి డ్రైన్ గుర్రపు డెక్క వ్యర్థ పదార్థాలు రేగోడు లో పూడికలు తీయకపోవడం వల్ల కురిసిన వర్షాలకు పొంగి ఎగతట్టం వలన పొలాల్లోకి వెళ్ళి చెరువు ల్లా వున్నాయని వేల్పూరు కి చెందిన చలమలశెట్టి వీరబాబు తెలిపారు.కాగ వేల్పూరు లో ట్రాక్టర్ దమ్ము చేయుటకు పొలం లోకి వెళ్ళి వర్షం రావడంతో అక్కడే వుంచి మరి కొంత సమయానికి వెళ్ళెగా ట్రాక్టర్ మునిగి పోయిందని యజమాని టి.కనక దుర్గా ప్రసాద్ తెలిపారు.చోరగుడి,అచ్చెంపాలెం మధ్య లో గుండేరు కట్ట తెగడంతో అలాగే మేదూరు లో చెరువు కి గండి పడటంతో మండలం మొత్తం మీద 6000 ల ఎకరాల ముంపుకు గురియైయాని తెలిపారు.ఈ సంవత్సరం ఆదిలోనే హంస పాదం అన్నట్టు రైతు పరిస్థితులు వున్నాయని కౌలు రైతులు పరిస్థితి అగమ్యగోచరం గా ఉందని వాపోతున్నారు.మరల దమ్ము నాటు లకు డిమాండ్ పెరిగి రైతులు నడ్డి విరుస్తోందేమో నని రైతులు మదనపడుతున్నారు.

ఇదేనా రైతు రాజ్యమంటే : రావి

విశాలాంధ్ర-గుడివాడ : అకాల వర్షానికి రైతులు వరి పొలాలు దెబ్బతిని అనేక ఇబ్బందులు పడుతుంటే వాటిని కనీసం పట్టించుకోకుండా ఎమ్మెల్యే కొడాలి నాని, మంత్రి రోజాలు అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించడం బాధకరమాని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు విమర్శించారు. బుధవారం గుడ్లవల్లేరు మండలంలోని అంగలూరు, చంద్రాల, విన్నకోట, కట్టవానిచెరువు, చింతలగుంట, పురిటిపాడు, చిన్నగోనూర్రు, తాడిచర్ల, దగ్గుమిల్లి గ్రామాలలో అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను రైతులతో కలిసి రావి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వెంటనే మునిగిపోయిన పొలాలను గుడ్లవల్లేరు తాసిల్దార్, సంబంధిత వ్యవసాయ శాఖ, ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులు సత్వరమే ముంపు తొలగే ఏర్పాట్లు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాయన పుష్పావతి, అడుసుమిల్లి రామ్మోహన్రావు, కొడాలి రామరాజు శాయన ప్రసాద్, బొర్రా ధన కోటేశ్వరరావు, పెద్ది పోయిన నరసింహారాజు, అడుసుమిల్లి రాము, మాదిరి జీవన్, పిల్లి నాగేంద్రబాబు, బెజవాడ కిషోర్, కోటప్రోలు ఆదినారాయణ, పెనుమాల కాంతారావు, బెజవాడ వెంకయ్య, ఈడే మోహన్, కరీం, బొర్రా మధు, బొర్రా జైప్రసాద్, పోలగాని వనబాబు, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

కొండంత భయం!

- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వాన
- జారిపడుతున్న కొండరాళ్లు, మట్టిగడ్డలు
- క్రీస్తురాజపురంలో నాలుగు ఇళ్లు ధ్వంసం
- ఒకరికి గాయాలు
- ఇంద్రకీలాద్రిపై జారిపడిన కొండరాళ్లు
- ఘాట్ రోడ్ మూసివేత

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడలో కొండరాళ్లు జారిపడి స్థానికులకు భయం పుట్టిస్తున్నాయి. కొత్తపేట, ఇంద్రకీలాద్రి పాటు కస్తూరిభాయ్ పేటలో రాత్రి కొండచరియలు విరిగిపడ్డాయి. విరిగిపడి కొండరాళ్లు నాలుగు ఇళ్లపై పడి ఇళ్ళు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో అరుణ అనే వృద్ధురాలికి తల్లకు తీవ్రగాయమైంది. దీంతో హుటాహుటిన బాధితురాలిని ఆస్పత్రికి తరలించారు. కొండ రాళ్లు జారిపడుతున్నండంతో సమీప ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, కొండ ప్రాంత వాసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రస్తుతం వాయువ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం ప్రభావంతో జిల్లాలోని భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి కృష్ణా,ఎన్టీఆర్ జిల్లాలో వర్షాలు దంచికొడుతున్నాయి. అధికారులు నిర్లక్ష్యం, రక్షణ చర్యలు లేక అవస్థలు పడుతున్నామని, ఏ క్షణంలో ఎం జరుగుతోందోనని బిక్కు బిక్కుమంటూ ఉండాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు రక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరోవైపు భారీ వర్షాలకు రోడ్లు నీటమునిగాయి. వర్షపు నీరు డ్రైనేజీల ద్వారా వెళ్లేందుకు ఇబ్బందులు తలెత్తడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. వాహదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరో వైపు ఇంద్రకీలాద్రి పై కూడా కొండరాళ్లు జారిపడటంతో ఆలయ అధికారులు భక్తుల భద్రత దృష్టిలో ఉంచుకుని ఘాట్ రోడ్ మార్గన్ని మూసివేశారు. భక్తులకు మహామండం ద్వారా అమ్మవారి దర్శనం కల్పిస్తున్నారు.

సైడ్ వాల్ కూలే ప్రమాదాన్ని నివారించండి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): గొల్లపాలెం గట్టు 50వ డివిజన్ కొండపైన కొండ్రు వారి వీధిలో తాడి రాఘవమ్మ ఇంటి వద్ద సైడ్ వాల్ కూలి ప్రమాదకరంగా ఉందని వెంటనే ఎమ్మెల్యే, అధికారులు స్పందించి ప్రమాదాన్ని నివరించాలని సీపీఐ తాడి పైడయ్య బృందం విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే స్పందించి, అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గొల్లపాలెం గట్టు 50వ డివిజన్ కొండపైన కొండ్రు వారి వీధి తాడి రాఘవమ్మ ఇంటివద్ద సైడ్ వాల్ కూలి ప్రమాదకరంగా ఉందని ఇంటి వారికి ఖాళీ చేయాలని సూచించారు.

20 ఏళ్లు విద్యుత్ ఉద్యోగులకు ఈపీఎఫ్ అమలు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విద్యుత్ శాఖలో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు 653,654 జీవోల ప్రకారం దాదాపు 20 సం.లు సర్వీస్ పూర్తి అవుతున్నా పాత పెన్షన్ విధానం అమలు చేయకపోవటం దారుణం దీనిపై హ్యూమన్ రైట్స్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని విద్యుత్ ఉద్యోగుల జీపీఎఫ్ సాధన సమితి స్టేట్ ప్రెసిడెంట్ వెండి.వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో అమలులో ఉన్న 653,654 జీవో పాత పెన్షన్ విధానం విద్యుత్ శాఖలో అడాప్ట్ చేయనందుకు సమస్యగానే మిగిలిపోయిందన్నారు. ఇప్పటికైనా పెద్ద మనస్సుతో జీపీఎస్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

'పేట' వాసులకు పాసింజర్ రైలు రాదా...?

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: దాదాపుగా లక్షకు పైగా జనావాసం ఉన్న జగ్గయ్యపేట పట్టణానికి పాసింజర్ రైలు లేకపోవడం అత్యంత దారుణమైన విషయమని సీపీఐ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనెపూడి శంకర్ విమర్శించారు. సీపీఐ బృందంతో కలిసి రైల్వే ట్రాక్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట ప్రజల పరిస్థితి అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్టుగా ఉందన్నారు. జగ్గయ్యపేట మీదుగా వర్తక వాణిజ్యానికి సంభందించి మాత్రమే పలు రైళ్ల తిరుగుతున్నప్పటికీ, ప్రయాణికుల సౌకర్యార్థం పాసింజర్ రైలును ఏర్పాటు చేయలేకపోవడం శోచనీయమని అసహనాన్ని వ్యక్తపరిచారు. ఇప్పటికే విజయవాడ, మధిర మీదుగా జగ్గయ్యపేట నుండి సికింద్రాబాద్ వరకు ప్యాసింజర్ రైలు పరుగులు తీయడానికి పూర్తి స్థాయిలో లైన్ పూర్తి అయి, ప్యాసింజర్ రైలును సైతం ట్రైల్ రన్‌గా నడపుతున్నారని అన్నారు. సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలో రైల్వేలు నూతనంగా అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారే తప్ప జగ్గయ్యపేట ప్రాంత ప్రజలకి రైల్వేలైన్ పూర్తి అయి కావాల్సిన ప్యాసింజర్ రైలును నడపకపోవడం అత్యంత బాధాకర విషయమన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా విజయవాడ ఎంపీ శ్రద్ధ తీసుకుని పార్లమెంటులో పోరాడి జగ్గయ్యపేట పట్టణానికి చిరకాల కోరిక అయిన విజయవాడ నుంచి జగ్గయ్యపేట మీదుగా ప్యాసింజర్ రైలుని సికింద్రాబాద్ వరకు తిరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జగ్గయ్యపేట పట్టణ ప్రజల సౌకర్యార్థం వేగవంతంగా ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోకపోయినట్లయితే ఉన్నత స్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రజాప్రతినిధులు కళ్ళు తెరిచి పాసింజర్ రైలు వచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి తేవాలని కోరారు. సీపీఐ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో నిరసనల వెల్లువ ఉవ్వెత్తున ఎగిసిపడబోతుందని ప్రజా ప్రతినిధులు విస్మరించినప్పటికీ సీపీఐ ప్రజా సమస్యలపై నిర్విరామంగా పోరాడుతూనే ఉంటుందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ సహాయ కార్యదర్శి మాశెట్టి రమేష్ బాబు, పోతుపాక వెంకటేశ్వర్లు, మెటికల శ్రీనివాసరావు, జానీ, జిల్లా పార్టీ నాయకులు కె. రమణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో భారీ వర్షాలు-ప్రజల ఇబ్బందులు

విశాలాంధ్ర-కంచికచర్ల : పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాలకు పూర్తిగా గుంటల మయమైన జుజ్జూరు రోడ్డు వర్షంనీటితో తటకాలను తలపిస్తోంది. కంచికచర్ల నెహ్రూ సెంటర్ నుండి భావనా సెంటర్ వరకు సుమారు కిలోమీటర్ మేర రహదారి పూర్తిగా గుంటలు ఏర్పడి కనీసం పాదచారులు కూడా నడవటానికి వీలు లేకుండా పోయింది.

లక్ష్మయ్య వాగుకు వరదతో రాకపోకలు నిలిపివేత

భారీ వర్షాల కారణంగా కంచికచర్ల మండలం చెవిటికల్లు వద్ద లక్ష్మయ్య వాగుకు భారీగా వరదనీరు చేరి కంచికచర్ల చెవిటికల్లు మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. వాగు పొంగి ప్రవహిస్తుండటంతో చెవిటికల్లు వద్ద రోడ్డుపై నాలుగు అడుగుల మేర నీరు ప్రవహిస్తోంది. దీంతో చెవిటికల్లు గ్రామం నుండి కంచికచర్ల వైపు రాకపోకలు నిలిచి పోయాయి. గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో మండలంలో పలు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఏ కొద్దిపాటి వర్షం కురిసినా తరచూ లక్ష్మయ్య వాగుకు వరదనీరు చేరుతుంది. దీంతో చెవిటికల్లు గ్రామానికి రాకపోకలు బంద్ అవ్వటం సాధారణం గా మారింది.

కీసర మున్నేటికి భారీ వరద

కంచికచర్ల మండలం కీసర గ్రామ మునేరుకు తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు కీసర మున్నేరుకు భారీగా వరద నీరు వచ్చి చేరింది. అప్రమత్తమైన కేంద్ర నీటిపారుదల అధికారులు వచ్చిన లక్ష క్యూసెక్కుల వరద నీరును కృష్ణా నదిలోకి విడుదల చేశారు.మునేరు పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మత్స్యకారులు గేదెల కాపరులు మునేరు ప్రాంతంలోకి రావద్దని. ఎగువ వస్తున్న వరద నీరు మరింత పెరిగే ప్రమాదం ఉందని అధికారులు తెలుపుతున్నారు.

లింగాల మునేటికి వరద ఉధృతి : వైరా -చిల్లకల్లు రాకపోకలు బంద్

విశాలాంధ్ర-వత్సవాయి : మండలంలోని లింగాల మునేరుకు వరద ఉధృతి ఉగ్రరూపం దాల్చింది గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతాల నుండి వరద భారీ స్థాయిలో మునేటి కాజ్ వే పైకి చేరుకున్నాయి... వరద వంతెన పైకి చేరుకోవడంతో స్థానిక ఎస్సై అభిమన్యు సిబ్బందితో కాజ్వేకు రెండువైపులా సిబ్బందిని పహారాగా ఉంచి వాహనాలు వెళ్లే మార్గాలను మరల్చారువత్సవాయి -పెనుగంచిప్రోలు మీదుగా వాహనాలు రాకపోకలు చేయాలని సూచీ బోర్డులను ఏర్పాటు చేశారు మునేటికి చేరువలో ఉన్న లోతట్టు ప్రాంతాల వారిని స్థానిక తహసిల్దార్ వైకుంఠ రావు అప్రమత్తం చేశారు.... పడుతున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి వాహనాలు రాకపోకలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు సూచిస్తున్నారు

ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గద్దె

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : బంగాళా కాతంలో తుఫాను కారణంగా కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల నీటమునిగిన ఏపీ ఐజీసీ కాలనీ, కామినేనిని నగర్, కామినేని నగర్ డొంక రోడ్డు, గమేళా బజార్, విజయలక్ష్మీ నగర్ కాలనీల్లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు బుధవారం పర్యటించి బాదితులను పరామర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాత్రికి, గురువారం కూడా ముంపు ప్రాంత ప్రజలకు భోజన ఏర్పాట్లు చేయటం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

ఎడతెరిపి లేని వర్షం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేని వర్షం కురుస్తుండటంతో జనజీవనం స్తంభించింది. పలు గ్రామాల్లో రహదారులు జలమయమై, అభివృద్ధి లేక బురదమయంగా మారాయి. మండలంలో 113.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహశీల్దారు చంద్రశేఖర్ తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం నేపథ్యంలో ప్రైవేటు విద్యాసంస్థలను 26,27 తేదీల్లో ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు మూసివేశాయి.

వర్షంలో తడుస్తూ...నీటిలో నానుతూ...

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: 'ప్రభుత్వ విద్యాలయాల్లో సదుపాయాల కల్పన దిశగా ఎన్నో చర్యలు తీసుకుంటున్నాం. రూ.కోట్లు వ్యయంతో 'నాడు-నేడు' పథకం ద్వారా విద్యాలయాలను కార్పొరేట్ పాఠశాలల స్థాయిలో తీర్చిదిద్దుతున్నాం' ఇది ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా పలు సందర్భాల్లో చెబుతున్న విషయం. క్షేత్రస్థాయిలో ఇందుకు భిన్నమైన పరిస్థితులు పలుచోట్ల కనిపిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విస్సన్నపేటలోని ఒక విద్యాలయంలో బుధవారం కనిపించిన ఘటన ఈ ఆరోపణలకు బలాన్ని చేకూరుస్తోంది. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలను 'నాడు-నేడు' పథకం మొదటి, రెండవ విడతల్లో రూ.లక్షల్లో వ్యయం చేసి గత విద్యాసంవత్సరం వరకు అభివృద్ధి చేశారు. విద్యాశాఖలో ఏర్పాటు చేసిన నూతన ప్రణాళికల నేపథ్యంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు కొనసాగిన ఈ పాఠశాలలో ఈ విద్యాసంవత్సరం నుంచి 3వ తరగతి నుంచి విద్యార్థులకు అవకాశం కల్పించటంతోపాటు 11, 12 తరగతుల బోధనకు సైతం ఆస్కారం ఇవ్వటంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. వర్షాలతో బడిలోని రెండు తరగతుల్లోని విద్యార్థులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. పాఠశాల పైకప్పుగా ఉన్న రేకులు పూర్తిగా పగిలి, నిరాటంకంగా తరగతి గదిలో వర్షం కురుస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన కొందరు వ్యక్తులు ఇలా సాగుతున్న బోధనను వీడియోల రూపంలో సామాజిక మాధ్యమాల్లో ఉంచటంతో నివ్వెరపోవటం సదరు విద్యార్థుల తల్లిదండ్రుల వంతయ్యింది. ఈ విషయమై ఎమ్యీవో సుధాకర్‌ను సంప్రదించగా, విచారించి, చర్యలు తీసుకుంటామన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఈ విషయం వైరల్ కావటంతో తమ దృష్టికి వచ్చిందని, వెంటనే సమస్య పరిశీలన చేసి, పరిష్కారం చేపట్టనున్నామని ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ, తహశీల్దారు చంద్రశేఖర్ తెలిపారు.

హైకోర్టు సీజే ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి : కలెక్టర్ డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈనెల 28న హైకోర్టు సీజే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హైకోర్టు సీజే కుటుంబ సభ్యులు, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్‌లను ఘనంగా ఆహ్వానించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, హైకోర్టు సీజే దీరజ్‌సింగ్ ఠాకూర్‌చే ప్రమాణ స్వీకారం చేయిస్తారని తెలిపారు. ప్రధాన వేదికపై ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే హైకోర్టు ఇతర న్యాయమూర్తులు, శాసనసభ స్పీకర్, శాసన మండలి చైర్మన్, డిప్యూటీ సీఎంలు, రాష్ట్ర మంత్రులు, ఇతర అతిదులలకు ప్రోటోకాల్ ప్రకారం ప్రత్యేక సీట్లు ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్, ఇతర ఏర్పాట్లు రెవిన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమలో ఏడీజీ ఎస్‌బీ.బాగ్చీ, సీపీ కాంతిరాణా టాటా, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితిసింగ్, ప్రోటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తం : ఎమ్మెల్యే రక్షణనిధి

విశాలాంధ్ర-ఎ కొండూరు : మండలంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిలగడ్డ రక్షణనిధి అన్నారు. .బుధవారం మండల కేంద్రమైన ఎ. కొండూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు అధ్యక్షతన అధికారులతో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే రక్షణనిధి మాట్లాడుతూ ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ఉండాలని, ప్రజలు అత్యవసరం అయితే తప్పా ఇళ్ల నుండి బయటకు రావద్దన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన తక్షణమే స్పందించి తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పంట నష్టపోయిన రైతులవివరాలను వ్యవసాయాధికారులు సేకరించి నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భూక్యా గనియా, సర్పంచ్ వెంపాటి రజిని, ఎంపీటీసీ కోట పుల్లారావు, ఎంపీడీవో రవికాంత్, తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాంబశివరావు, పంచాయతీరాజ్ ఎ ఈ లక్ష్మి, పి హెచ్ సి డాక్టర్ ఆర్ దివిజ, ఆకుల శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రక్షణనిధికి అసమ్మతి సెగ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధికి అసమ్మతి సెగ పెరుగుతోంది. ఇప్పటికే నియోజకవర్గంలోని పలుచోట్ల 'జగనన్న పాలన ముద్దు - ఎమ్మెల్యే రక్షణనిధి మాకొద్దు' అంటూ గోడపత్రికలు, కరపత్రాల ద్వారా ప్రచారం సాగుతోంది. ఈ ప్రచారం చేసేవారిపై చర్యలు తీసుకోవాలంటూ తిరువూరులో వైసీపీ శ్రేణులు పోలీసులను ఆశ్రయించారు. మరోవైపు విస్సన్నపేటకు చెందిన ఒక వైసీపీ నాయకుడు బహిరంగంగానే విమర్శిస్తూ సోషల్‌మీడియాలో పోస్టింగ్‌లు పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల అమలు మినహా, నియోజకవర్గంలో ఎమ్మెల్యే రక్షణనిధి అభివృద్ధి పనులు ఏమీ చేయలేదనేది వైసీపీలోని అసమ్మతి వర్గంలోని కొందరి నుంచి ఆరోపణలు వస్తుండగా, తన సామాజికవర్గానికి కొమ్ముకాస్తూ, ఇతర కులాల్లోని సొంత పార్టీ కార్యకర్తలను సైతం వేధింపులకు గురి చేసినట్లు మరికొందరు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా వినగడప వద్ద కట్టలేరు వంతెన నిర్మాణం, విస్సన్నపేటలో రైతుబజారు, ప్రాంతీయ వైద్యశాల స్థాయి ఆసుపత్రి నిర్మాణం తదితర సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోలేదు. దీనికి తోడు నేటి సీఎం జగన్ తండ్రి వైఎస్ ముఖ్యమంత్రి హోదాలో ఇక్కడ నిర్మించిన తెల్లదేవరపల్లి పైలెట్ ప్రాజక్టు నేటికీ ప్రారంభించకపోవటం, పని చేయాల్సిన నూతిపాడు ఎత్తిపోతల పథకం అభివృద్ధి లేక పడక వేయటం ప్రజల్లో ఆగ్రహానికి దారి తీస్తోంది. గడపగడపకూ కార్యక్రమం చేపట్టిన సందర్భాల్లో సైతం ఎమ్మెల్యే రక్షణనిధి పోలీసులు, అధికారులు, వాలంటీర్ల రక్షణలో, తన కోటరీకి చెందిన కొందరు నేతల సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారని, అప్పటికీ చంద్రుపట్ల తండా, విస్సన్నపేట తదితర ప్రాంతాల్లో ప్రజాగ్రహం చవిచూడక తప్పని పరిస్థితి ఎదురైన సందర్భాలు ఉన్నాయని ప్రజల నుంచి వస్తున్న వాదన. దీనికి తోడు సామాజికవర్గాల మధ్య సమన్వయం కుదర్చటంలో విఫలమవ్వటంతో నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన సొంత పార్టీకి చెందిన ఇతర సామాజికవర్గ నేతల నుంచి ఆగ్రహం వ్యక్తమవుతోంది.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హాలును నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం ప్రారంభించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ దీర్ఘ కాలంగా ఉద్యోగుల సమస్యలపై చర్చించుకునేందుకు అసోసియేషన్ హాలు లేదని దానిని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చిన దరిమిలా అధికారులతో చర్చించి అతి తక్కువ సమయంలో అసోసియేషన్ కార్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ మాట్లాడుతూ అందరు సమిష్టిగా పని చేయడం వల్ల నేడు విజయవాడ ప్రగతి పథంలో దూసుకుపోతోందన్నారు. నగర పాలక సంస్థ మేనేజర్ బీ.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీఎంసీ అదనపు కమిషనర్లు ఎం.శ్యామల, కేవీ.సత్యవతి, ఎస్ఇలు నరసింహమూర్తి, కే.రామ మోహనరావు, ఈఈ కే.నారాయణ మూర్తి, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ, సభ్యులు కే.వసంతలక్ష్మి, జాయింట్ సెక్రటరీ టీ.ప్రతాప్‌కు మార్, ట్రెజరర్ టీఎస్ఎస్.శర్మ, వైస్ ప్రెసిడెంట్ పీవీఎన్.మురలీకృష్ణ, వైస్ ప్రెసిడెంట్, కార్యవర్గ సభ్యులు కే.వెంకటరత్నం, జీ.వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అమెరికన్ ఆంకాలజీలో విజయవంతంగా అసిస్టెడ్ థొరాసిక్ సర్జరీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మంగళగిరిలోని అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ విజయవాడలో లంగ్ అడెనోకార్సినోమా (ఊపిరితిత్తుల క్యాన్సర్)తో బాధపడుతున్న 46 ఏళ్ల పురుషుడికి విజయవంతంగా చికిత్స అందించింది. ఇక్కడి వైద్య బృందం రోగి పరిస్థితిని మెరుగు పరచడానికి మినిమల్లీ ఇన్వాసివ్ వీడియో-అసిస్టెడ్ థొరాకోస్కోపిక్ సర్జరీ ని నిర్వహించింది, ఫలితంగా రోగి వేగంగా ప్రభావవంతంగా కోలుకున్నారు. వివరాలలోకి వెళితే నెల రోజులుగా శ్వాస తీసుకోవటం లో ఇబ్బంది పడుతున్న యార్లగడ్డ కరీముల్లా హాస్పిటల్ కు వచ్చారు. ఛాతీ స్కాన్ సహా సమగ్రంగా పరీక్షించిన తరువాత, అతని ఎడమ ఊపిరితిత్తుల ఎగువ లోబ్ వద్ద కణితి వున్నట్లుగా గుర్తించారు. ఊపిరితిత్తుల అడెనోకార్సినోమా నిర్ధారణ అయింది. ఇది ఊపిరితిత్తుల క్యాన్సర్ అత్యంత సాధారణ రకాల్లో ఒకటి దీనిని వైద్యులు విజయవంతంగా ఆపరేషన్ చేసి తొలగించారు. అమెరికన్ అంకాలజీ ఇన్స్టిట్యూట్ మంగళగిరికి చెందిన సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ కళ్యాణ్ చక్రధర్ నాలుగు గంటల్లోనే ఈప్రక్రియ పూర్తయిందన్నారు.

అదానికి అనుకూలంగా జగన్ ప్రభుత్వం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : గంగవరం పోర్ట్‌ను కాష్త్ర ప్రభుత్వం అదానీ కట్టబెట్టి అక్కడ ఉన్న నిర్వాసితులను రోడ్డుమీద్ద పడేశారని తక్షణం వారికి న్యాయబద్ధంగా రావలసిన నష్టపరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరం అధ్యక్షులు నేతి మహేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో గంగంవరం పోర్ట్‌ని అదానీకి కట్టబెట్టి నిర్వాసితులను రోడ్డుమీద పడేశారా అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు పరిశ్రమలకు గాని ప్రాజెక్ట్‌లకు భూములు ఇవ్వాలంటే బయపడే పరిస్థితి ఉందన్నారు. ఉదాహరణకు గంగవరం నిర్వాసితుల న్యాయబద్ధమైన కోర్కెలయిన నష్టపరిహారం,ఉద్యా,ఉపాధికల్పించే స్థితిలో అదానీ సంస్థ లేదన్నారు.అక్కడ ఉద్యాగాలు చేస్తున్న వారు వెట్టి చాకిరీ చేసే బానిసలూ ఇచ్చే విధంగా అన్ని కలిపి కొత్త వాళ్లకు రూ.11 వేలు అలాగే 15 సంవత్సరాల అనుభవం ఉన్న ఉద్యగులకు రూ.16 వేలు అంటే చట్టాల ప్రకారం చెల్లించాలింసిన తక్కువ వేతనం కూడా చెల్లించకుండా ఉండటమే కాకుండా అడిగినందుకు ఉద్యోగులను తొలగించి భయపెట్టడం చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ గుజరాతి వ్యాపారస్తుల కోసం గంగవరం పోర్ట్‌లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ వాటాని కుడా ఇవ్వడం దుర్మార్గాం అన్నారు.

ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్ 14వ ఎడిషన్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అగ్రగామి విద్యా సంస్థ ఆకాష్ బైజూస్ తమ 14వ ఎడిషన్ ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్ ను ప్రకటించింది. 9వ తరగతి నుంచి ఇంటర్ చదివే విద్యార్థులకు 100 శాతం వరకు ఉపకారవేతనాలను అందించే అంతే 2023 పరీక్షలను అక్టోబర్ 7 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తామని ఆకాష్ బైజూస్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్పీఎస్ నారాయణమూర్తి తెలిపారు. అంతే 2023 ఆవిష్కరణ కార్యక్రమం నగరంలోని ఆకాష్ బైజూస్ కార్యాలయంలో బుధవారం జరిగింది. అంతే 2023 బ్రోచర్లను ఆవిష్కరించిన అనంతరం నారాయణ మూర్తి మీడియాతో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల కోసం ఈ టాలెంట్ హంట్ పరీక్షను నిర్వహిస్తున్నామని అన్నారు. ఆన్లైన్ పరీక్షకు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదనీ, ఆఫ్లైన్ పరీక్షకు రూ.100 చెల్లించాల్సివుంటుందని తెలిపారు. అంతే 2023 పదో తరగతి ఫలితాలు నవంబర్ మూడో తేదీన, ఇంటర్మీడియట్ ఫలితాలు నవంబర్ ఎనిమిదో తేదీన విడుదలవుతాయని నారాయణ మూర్తి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ బైజూస్ అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్వీఎస్ నరేష్, ఏరియా బిజినెస్ హెడ్ రవికిరణ్, బ్రాంచ్ హెడ్ జి. గోపీ తదితరులు పాల్గొన్నారు.

ఫియామా బ్రాండ్ అంబాసిడర్ రష్మిక

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రముఖ అంతర్జాతీయ స్థాయి బ్రాండ్ ఐటీసీ పియామా, భారతదేశంలోని ప్రముఖ పర్సనల్ వాష్ బ్రాండ్లలో ఒకటి. ఈ మధ్యకాలంలో పియామా శాండల్ వుడ్ ఆయిల్ ప్యాచౌలీ జెల్ బార్లను ప్రారంభించి. సంప్రదాయ శాండల్ సబ్బు.. పారదర్శక జెల్ బార్ ఆకృతితో కన్పిస్తూ వినూత్న అనుభవాన్ని అందిస్తుంది. అంతేకాకుండా, పాచౌలీ గంధపు నూనెతో ఒక ప్రత్యేకమైన అనుభవాన్ని అందిస్తుంది.ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ పర్సనల్ కేర్ ప్రొడక్ట్స్ బిజినెస్ డివిజన్ డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సమీర్ సత్పతి మాట్లాడుతూ, 'ఫియామా శాండల్ దాని వినూత్న జెల్ బార్ ఫార్మాట్ విశిష్టమైన పదార్థాల మిక్స్ తో సరికొత్తగా రూపొందించబడిందన్నారు.

నగరంలో ఉస్తాద్ చిత్ర యూనిట్ సందడి

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : విజయవాడ నగరంలో ఉస్తాద్ చిత్ర యూనిట్ సందడి చేసింది. ఆగస్టు 12న చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో బందర్ రోడ్ లోని ఒక హెటల్లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో హీరో సింహ కోడూరి మాట్లాడుతూ విజయవాడ నగరం నుంచే తమ చిత్రం ప్రమోషన్ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇందులో భాగంగా కేఎల్ యూనివర్సిటీలో ఉస్తాద్ ట్రైలర్ లాంచ్ ఇక్కడ చెయ్యడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతీ కాలేజ్ కి వెళ్లి స్టూడెంట్స్ తో కలిసి తమ చిత్ర విశేషాలను వారికి వివరిస్తుంటే వారి నుంచి వస్తున్న స్పందన ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కుటుంబ ప్రేమ కథ చిత్రమని ఒక యువకుడు పైలట్ కావాలనే తన లక్ష్యాన్ని ఏ విధంగా చేరుకున్నాడో తెలిపే కథంచమే ఈ చిత్రమని ఆయన చెప్పారు. అనంతరం హీరోయిన్ కావ్య కళ్యాణరామ్ మాట్లాడుతూఆగష్టు 12న సినిమా విడుదల చేస్తున్నారని చెప్పారు.విజయవాడ లో సినిమా ట్రైలర్ ని లాంచ్ చెయ్యడం ఆనందంగా ఉందన్నారు .సినిమా సక్సెస్ మీట్ కూడా ఇక్కడే విజయవాడ లో చేసుకుంటామని తెలిపారు. విలేకరుల సమావేశంలో నిర్మాత రాకేష్,నటుడు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

నేను చిప్పల ఉమామహేశ్వరి దేవి (వయస్సు 26 సం॥) ఫ్లాట్ నెం: SF4, Block No : 2, పార్టు బి, జామాక్ అపార్ట్‌మెంట్, APIIC కాలనీ ఆటో నగర్, విజయవాడ పిన్ : 520007, ఏపీ నందు నివశించుచున్నాను. ది: 18-07-2023న పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న పటమట రైతు బజారు నుండి APIIC కాలనీ విజయవాడ నందు గల ఇంటికి ప్రయాణిస్తుండగా పటమట వద్ద నా పాస్‌పోర్టు పోయినది. పాస్‌పోర్టు నెం : R7891148 తేది : 18-12-2017 విజయవాడ నందు జారి చేయబడినది. గడువు ముగించు తేది : 17-12-2027 సదరు పాస్‌పోర్టు ఎవరికైన దొరికిన యెడల పై అడ్రస్ నందు తెలుపగలరు లేదా ఈక్రింది సెల్‌కు చేయగలరు. 8790604717

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, భవానీపురం, హౌసింగ్ బోర్డు కాలనీ, HIG-302 నివాసితుడు కొదురు దుర్గా శేషగిరిరావు, S/o (లేటు) వెంకట రమణరావు గారి సంబంధించి తెలియజేయునది ఏమనగా... ఈ దిగువ షెడ్యూలు ఆస్తి నా క్లయింటు మరియు కె. పద్మావతి, కె. రూప గార్లు కలిసి కొనుగోలు చేసినారు. సదరు ఆస్తి తాలూకు విజయవాడ సబ్ రిజిష్ట్రార్ నందు గల 1వ పుస్తకం వాల్యూమ్ 1552 -178-180 పుటలలో గల డాక్యుమెంట్ నెం.5342 /1981 లింకు డాక్యుమెంట్ ఒరిజినల్ మరియు తన యొక్క బ్యాంక్ పాస్‌బుక్, ఆధార్ జిరాక్స్ కాపీలు తీసుకుని ది.24-7 -2023వ తేదీన తన ఇంటి వద్ద నుండి వన్ టౌన్ మార్కెట్ వద్ద గల ఎస్.బి.ఐ. బ్యాంక్‌కు వెళుతూ సితార సెంటర్ వద్దకు వచ్చి చూసుకొనగా తన యొక్క బండికి తగిలించిన చేతి సంచి కనపడ లేదు. మార్గమధ్యమున పడిపోయి ఉంటుందని ఎంత వెతికిన కనపడలేదు. కావున సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.5342/1981 సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ మరియు ఇతర కాగితములు ఎవరికైనను దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు అందచేయగలరు. పైన తెలిపిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.5342/1981, బుక్ నెం.1, వాల్యూమ్ నెం.1552 -178-180 పుటలలో గల ఎస్.ఆర్.ఓ. విజయవాడ సదరు డాక్యుమెంట్‌తో ఎవరైనా ఎట్టి లావాదేవీలు జరిపిన యెడల నా క్లయింటును గాని, సదరు ఆస్తిని గాని బైండు చేయజాలవు అని మరియు నా క్లయింటు తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు అని యావన్మందికి తెలియజేయడమైనది. షెడ్యూలు: పాత కృష్ణాజిల్లా, ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, సబ్ రిజిష్ట్రార్ వారి ఋలాకా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా లో చేరిన గ్రామం తాలుకా రీ సర్వే నెం.34/2ఎరు, చ.గ.200 లేక చ.మీ.167-21రు హద్దులు: తూర్పు: జాయింటు దారిని అనుకొనియున్న నా తాలుకూ మిగతా ఆస్తి అ.58-0లు, దక్షిణం: ఈ రోజున మీతో పాటు వేరెడ్ల శేషరెడ్డి గారికి విక్రయించిన ఆస్తి అ.30-6లు, పడమర: నేను ఇతరులకు విక్రయించిన ఆస్తి అ.58-2లు, ఉత్తరం: అ.30-0లు వెడల్పు గల పంచాయతీ రోడ్డు అ.31-4లు.

M.H.V.D. Kumar, అడ్వకేట్
డి.నెం.6-10-22, MAM వీధి, కొత్తపేట
విజయవాడ-520001. సెల్: 6305406215

CHANGE OF NAME

I, YERRAMSETTI VENKATESWARA RAO (Old Name) S/o. (Late) YARRAMSETTI KOTAIAH, R/o. D.No.3-42, Near Ramalayam, Chevuturu, G Konduru Mandal, Krishna District - 521229, Andhra Pradesh, have changed my name to YARRAMSETTI VENKATESWARA RAO. Hereafter my name is known as YARRAMSETTI VENKATESWARA RAO.

CHANGE OF NAME

I, YERRAMSETTI BHAGYALAXMI (Old Name) W/o. YARRAMSETTI LAKSHMAN RAO, R/o. D.No.3-42, Near Ramalayam, Chevuturu, G Konduru Mandal, Krishna District - 521229, Andhra Pradesh, have changed my name to YARRAMSETTI BHAGYA LAKSHMI. Hereafter my name is known as YARRAMSETTI BHAGYA LAKSHMI.

CHANGE OF NAME

I, YERRAMSETTI LAKSHMANA RAO (Old Name) S/o. YARRAMSETTI VENKATESWARA RAO, R/o. D.No.3-42, Near Ramalayam, Chevuturu, G Konduru Mandal, Krishna District - 521229, Andhra Pradesh, have changed my name to YARRAMSETTI LAKSHMAN RAO. Hereafter my name is known as YARRAMSETTI LAKSHMAN RAO.

CHANGE OF NAME

I, YERRAMSETTI KANNAMMA (Old Name) W/o. YARRAMSETTI VENKATESWARA RAO, R/o. D.No.3-42, Near Ramalayam, Chevuturu, G Konduru Mandal, Krishna District - 521229, Andhra Pradesh, have changed my name to YARRAMSETTI KANNAMMA. Hereafter my name is known as YARRAMSETTI KANNAMMA.